క్లుప్తంగా

దివ్యాంగునికి ట్రై సైకిల్ అందజేత



గవరవరంలో దివ్యాంగునికి ట్రై సైకిల్ అందిస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: గవరవరం గ్రామానికి చెందిన రాఘవరాజు రాంబాబుకు ఏలూరు వైభవ్ ఆదర్శ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్‌ను శుక్రవారం అందజేశారు. మాజీ సర్పంచ్ ఎస్‌ఆర్‌ఆర్‌వీబీఏ నరసింహ రాజు, గ్రామస్తులు లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో నారా కేశవరావు, సింగరపు సాయిబాబు, సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పట్టాలివ్వాలి



ధర్నా చేస్తున్న నాయకులు, రైతులు

జంగారెడ్డిగూడెం: పంగిడిగూడెం గ్రామంలోని సుమారు 20 ఎకరాల ల్యాండ్ సీలింగ్, మిగులు భూములను సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలివ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద దళిత, పేద రైతులతో కలిసి ధర్నా చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందేశారు. సీపీఐఎంఎల్ రెడ్‌స్టార్ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నకూటి వెంకటేశ్వరరావు, నాయకులు మడకం రామన్న, మండలపల్లి రాజు, కామన సత్యనారాయన, మట్టపర్తి వెంకట్రావు, పి.రాఘవులు పాల్గొన్నారు.

రేపు ఆలయ శుద్ధి



మదన గోపాల స్వామి ఆలయం

కొయ్యలగూడెం: కార్తీకమాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదన గోపాల స్వామి ఆలయంలో ఆలయ శుద్ధి కార్యక్రమం ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు నిర్వహించనున్నట్టు పాలకమండలి మాజీ చైర్మన్ మద్దు గోపి పేర్కొన్నారు. భక్తులు స్వచ్ఛందంగా పాల్గొని తమ సేవలు అందించాలని కోరారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఆలయ అభివృద్ధికి సత్వర చర్యలు, పాలక మండలి కమిటీ ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.

పత్రికా పఠనం విశ్లేషణ

జంగారెడ్డిగూడెం: స్థానిక త్రి శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్ ప్రసాద్‌బాబు అధ్యక్షతన చరిత్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం పత్రిక పఠనం విశ్లేషణ అనే అంశంపై బెస్ట్ ప్రాక్టీస్ కార్యక్రమం నిర్వహించారు. రోజూ పత్రికలను పట్టించడం వల్ల విజ్ఞానం, వినోదం కలుగుతుంది, జాతీయ అంతర్జాతీయ వార్తలతో పాటు ప్రపంచ విజ్ఞానాన్ని ఆస్వాదించవచ్చని ప్రిన్సిపాల్ వివరించారు. ఐక్యుఏసీ కోఆర్డినేటర్ ఎం మధు, వైస్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు, చరిత్రక విభాగం అధ్యాపకులు బి.అశోక్, ఆంగ్ల అధ్యాపకులు పి.సన్యాసిరావు మాట్లాడారు.

ముత్యాలమ్మకు పూజలు

జంగారెడ్డిగూడెం: స్థానిక ముత్యాలమ్మ ఆలయంలో శుక్రవారం సందర్భంగా విశేష పూజలు చేశారు. ఆలయ నిర్మాణ కర్త బవిరిశెట్టి మురళీకృష్ణ, పద్మకుమారి దంపతులు ఆధ్వర్యంలో అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.

రేపు కె9 యూత్ మీట్

జంగారెడ్డిగూడెం: కె9 పేరుతో ఏర్పాటైన కాపు సంక్షేమ సంఘం ద్వారా పలు సేవా, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు అధ్యక్ష కార్యదర్శులు తొమ్మిదేళ్ల శ్రీనివాసరావు, శీలం కృష్ణంరాజు తెలిపారు. అసోసియేషన్ కాపు యూత్ సమావేశం కె9 యూత్ మీట్ పేరుతో ఆదివారం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేశామని వారు పేర్కొన్నారు.

బాణసంచా సామగ్రి స్వాధీనం



బాణసంచా స్వాధీనం చేసుకున్న పోలీసులు

బుట్టాయగూడెం: జీలుగుమిల్లి మండలం దర్భగూడెంలో కె.సుబ్బారావు అనే వ్యక్తికి అనధికారికంగా నిల్వ చేసిన బాణసంచా సామగ్రిని ఎస్సై క్రాంతికుమార్, సిబ్బంది పట్టుకున్నారు. ఈ తనిఖీల్లో సుబ్బారావుపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. అనుమతి లేకుండా మందుగుండు సామగ్రి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రైవేటీకరణతో పేదలకు వైద్య విద్య దూరం

కుక్కునూరు, గవరవరంలో కోటి సంతకాల సేకరణ



కుక్కునూరు : సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



కొయ్యలగూడెం : గవరవరంలో సంతకాల సేకరణ చేస్తున్న నాయకులు

కుక్కునూరు: పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తాండ్ర రాజేష్ విమర్శించారు. శుక్రవారం పార్టీ కుక్కునూరు కార్యాలయంలో రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రాజేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వైద్య వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. అందుకే కూటమి ప్రభుత్వానికి కోటి సంతకాల ద్వారా బుద్ధిచెప్పడానికి జగన్‌మోహన్‌రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని చేపట్టారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని అటకెక్కించిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైస్ ఎంపీపీ గాడిద రామచంద్రం, నాయకులు కుచ్చర్లపాటి చిన్న నరసింహరాజు, మల్లెల చంటినాయుడు, వేల్పుల శ్రీను, బాసిబోయిన సంతోష్, తాండ్ర సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమం తప్పదు

కొయ్యలగూడెం: కూటమి ప్రభుత్వం వైద్య విద్యపై అనుసరిస్తున్న విధానం పేదవర్గాల విద్యార్థులకు ఆశనిపాతంగా మారబోతోందని, దీంతో ప్రజా ఉద్యమం తప్పదని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తుమ్మలపల్లి గంగరాజు పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కో కన్వీనర్ బిరుదు గడ్ల ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గవరవరంలో శుక్రవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ హయాంలో వైద్య విద్యను పేద వర్గాల వారికి చేరువ చేయగా కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ధనిక వర్గాలకే పరిమితం చేయనుందని ఆరోపించారు. దీంతో 108, 104, ఆరోగ్యశ్రీ అర్హులకు దూరం కానున్నాయని తెలిపారు. కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన వైద్య ఆరోగ్య పథకాలు నిర్వీర్యం కానున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంజిమాల రామారావు, పలివెల దుర్గారావు, రవి కిరణ్, బి.అఖిల్ జాన్, చీమకుర్తి సత్తిబాబు, బొమ్మ శ్రీను, వేముల సత్యనారాయణ, పలివెల వరదయ్య, వెంకటపతి, దూలపల్లి కాంతారావు, ఎస్‌కే బాజీ, సీహెచ్ రవి, గాబ్రియేలు, కె.బుజ్జిబాబు, తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసు నమోదు

జంగారెడ్డిగూడెం: ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా ఒక మహిళ హ్యాండ్ బ్యాగ్ నుంచి బంగారు వస్తువులు చోరీకి గురయ్యాయి. పోలీస్ స్టేషన్ రైటర్ పి.బాబూరావు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం గ్రామానికి చెందిన మంకు నాగలక్ష్మి తన కుటుంబ సభ్యులతో కలిసి జంగారెడ్డిగూడెంలో శుభకార్యానికి వచ్చారు. తిరిగి శుక్రవారం ఇరగవరం వెళ్లేందుకు జంగారెడ్డిగూడెం బస్టాండ్‌కు వచ్చారు. బస్టాండ్‌లో తాడేపల్లిగూడెం బస్సు ఎక్కగా, బస్సు రద్దీగా ఉండటంతో దిగేశారు. తరువాత వేరొక బస్సు ఎక్కి హ్యాండ్ బ్యాగ్‌లో ఉన్న ఆధార్‌కార్డు తీసేందుకు హ్యాండ్ బ్యాగ్‌ను చూడగా, హ్యాండ్‌బ్యాగ్‌లో ఉంచిన సుమారు 78 గ్రాముల నెక్లెస్, నల్లపూసల దండ, చోరీకి గురైనట్టు గుర్తించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టామని బాబూరావు తెలిపారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

కామవరపుకోట: ఆడమిల్లి కంచి కామాక్షి ఆలయ ఆవరణలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తడికలపూడి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. 151 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఇటీవల మరణించిన కనసాని గోవిందమ్మ కుటుంబ సభ్యులకు రూ.5000 సాయం అందించారు.

కొనసాగుతున్న శానిటేషన్ వర్కర్ల ధర్నా



బుట్టాయగూడెం : సీహెచ్‌సీ వద్ద ధర్నా చేస్తున్న శానిటేషన్ వర్కర్లు



చింతలపూడి: ధర్నా చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

బుట్టాయగూడెం: సమస్యల పరిష్కారం కోరుతూ స్థానిక సీహెచ్‌సీ శానిటేషన్ వర్కర్లు శుక్రవారం సీహెచ్‌సీ వద్ద ధర్నా చేశారు. ఐదు నెలల వేతనాలు అందక అవస్థలు పడుతున్నామని వారు తెలిపారు. శానిటేషన్ వర్కర్లు పి.వెంకటేశ్వరరావు, ఎం సత్యవతి, ఎం సుజాత, ఎం సుందరమ్మ, కె.లక్ష్మి, ఎస్ ధర్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో..

జంగారెడ్డిగూడెం: వేతనాలు బకాయిల విడుదల చేసేంతవరకు విధులు బహిష్కరిస్తామని స్థానిక ఏరియా హాస్పిటల్ శానిటేషన్ కార్మికులు స్పష్టం చేశారు. స్థానిక ఏరియా హాస్పిటల్ వద్ద శుక్రవారం ఐదు రోజు ధర్నా కొనసాగింది. ఆ సంఘం గౌరవాధ్యక్షుడు జంపన వెంకటరమణ రాజు, ఏఐటీయూసీ నాయకులు, వేముల రాజు, మేరీ, చంద్రకళ, దయామని, జె.దుర్గారావు, పి.శ్రీను పాల్గొన్నారు.

పనులను అడ్డుకుంటా

చింతలపూడి : స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద శానిటేషన్ సిబ్బంది చేపట్టిన ధర్నా శుక్రవారం ఐదో రోజుకు చేరింది. ప్రత్యామ్నాయ మార్గాల్లో పనులు చేస్తే అడ్డుకుంటామని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి తోర్లపాటి బాబు, సీపీఐ మండల కమిటీ సభ్యులు ఎస్‌కే కాలేషా హెచ్చరించారు. ధర్నాలో కార్మికులు తొర్లపాటి మరియమ్మ, రాము కుమారి, వాణి, సుజాత, సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్‌లపై వేధింపులు సరికాదు

చింతలపూడి: పత్రికా సంపాదకులు, జర్నలిస్టులపై వేధింపులను నిరసిస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం జర్నలిస్ట్ సంఘాల ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌కే షకీలున్నీసా బేగంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకుడు ఎస్‌కే ఆజాద్ బాబు మాట్లాడుతూ నకిలీ మద్యంపై వార్త రాసినందుకు నోటీసుల పేరుతో కార్యాలయాల వద్ద మూడు, నాలుగు రోజులుగా పోలీసులు హడావిడి చేయడం, విచారణకు రావాలని అర్ధరాత్రి నోటీసులు జారీ చేయడం సబబు కాదని అన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక వార్తలు రాసినంత మాత్రాన కక్షపూరిత చర్యలు తీసుకురాదని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు వెలువరించిన విషయాన్ని విస్మరించ కూడదని తెలిపారు. కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెంలో..

బుట్టాయగూడెం: సాక్షి కార్యాలయానికి పోలీసులు రావడం చట్ట విరుద్ధమైన చర్య అని పాత్రికేయులు, ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. నెల్లూరి, హైదరాబాద్ సాక్షి కార్యాలయానికి పోలీసులు వచ్చిన ఎడిటర్ ఆర్ ధనుంజయరెడ్డికి నోటీసులు ఇవ్వడం, ఇబ్బందికర పరిస్థితులను సృష్టించడం, అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ శుక్రవారం పాత్రికేయులు, వైఎస్సార్‌సీపీ, ప్రజాసంఘాల నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం సివిల్ సప్లై అధికారిణి కె.పద్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు మాట్లాడుతూ పాత్రికేయులపై అక్రమ కేసులు బనాయించడం పత్రికా స్వేచ్ఛను ఇబ్బంది పెట్టడమే అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు తాళ్లూరి ప్రసాద్, పాత్రికేయుడు కోడూరి ఆనంద్, పాముల మురళి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్, నాయకులు నక్కా శివాజీ, డి.బాలు, బీటి కొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛపై దాడి హేయం



అందుగుల ఫ్రాన్సిస్

బుట్టాయగూడెం: ప్రభుత్వాలు పత్రికా స్వేచ్ఛపై దాడి చేయడం దారుణమని మాజీ ఎంపీటీసీ సభ్యులు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అధికార, ప్రతిపక్ష పార్టీల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేసే ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలను విచారణ పేరుతో వేధించడం ప్రతికా స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని అన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపిస్తున్నారనే కక్షతో సాక్షిపై కక్ష కట్టడం సరికాదని చెప్పారు. ఇందుకు సంబంధించి ఎడిటర్, పాత్రికేయులకు నోటీసులు ఇచ్చి బెదిరించడం, కేసులు బనాయించడం సబబు కాదనిన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛను హరించే విధానాలకు తక్షణమే స్వస్తి పలకాలన్నారు.

సీజేఐ గవాయిపై దాడి అమానుషం



చింతలపూడి : తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



ద్వారకాతిరుమల : తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

జంగారెడ్డిగూడెం: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై దాడి అమానుషమని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నేత విస్సంపల్లి సిద్దు మాదిగ అన్నారు. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గవాయిపై దాడికి నిరసనగా నల్లజెండాలతో నిరసన ప్రదర్శన చేశారు. తహసీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. సీజేఐపై దాడి చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయాలని, కఠినంగా శిక్షించాలని, ఇట్లాంటి దాడులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు బొడ్డపాటి పండు మాదిగ, లాగు కిరణ్ మాదిగ, తుట్టి ఈశ్వర్ దొర తదితరులు పాల్గొన్నారు.

గవాయిపై దాడి చేసిన వారిని శిక్షించాలి

చింతలపూడి : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని ఎంఆర్‌పీఎస్ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు ఎం ముక్తేశ్వరరావు మాదిగ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం నియోజకవర్గ కన్వీనర్ తాళ్లూరి రాజారావు మాదిగ అధ్యక్షతన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెస్పీ నాయకురాలు చౌటపల్లి విజయ్ మాదిగ మాట్లాడుతూ గవాయిపై దాడి దళితులపై దాడేని, దీనిని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ షకీలా బేగంకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నక్షత్రం మాదిగ, గంధం శ్రీను మాదిగ, మొనూరి సతీష్ మాదిగ, పింగుల భాస్కరరావు మాదిగ, ఆదూరి రవికుమార్ మాదిగ, వేల్పుల రవివర్మ మాదిగ, మొనూరి వంశీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమలలో..

ద్వారకాతిరుమల: సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయిపై దాడి చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ శ్రేణులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆందోళన చేశారు. తహసీల్దార్ జేవీ సుబ్బారావుకు వినతి పత్రం అందజేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కంకిపాటి గాంధీ, ఉపాధ్యక్షుడు జానిపూడి సిద్దయ్య, మండల కన్వీనర్ మద్దాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలి



టి.నరసాపురం : ఆర్‌సీఎం చర్చికి విరాళం అందిస్తున్న ఉమ్మడి తేజ



లింగపాలెం : బాధితునికి సాయం అందిస్తున్న నాయకులు

టి.నరసాపురం: ప్రత్యేక రోజులను సేవా కార్యక్రమాలను వినియోగించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు, మండల బూత్ ఇన్‌చార్జి ఉమ్మడి తేజ అన్నారు. టి.నరసాపురం మండలం వీరభద్రవరం ఎస్సీ ఏరియాలో ఆర్‌సీఎం చర్చికి రూ.52 వేలు, మల్లుకుంట సాయిబాబ గుడి నిర్మాణానికి రూ.10 వేల విరాళాన్ని శుక్రవారం తేజ అందజేశారు. తన తండ్రి వైఎస్సార్‌సీపీ నాయకుడిగా, సర్పంచ్‌గా గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేశారు. పార్టీ నాయకులు యడ్లపల్లి సీతారాములు, పోసవరపు నందియ్య, చింతలప్లి సాధియ్య, నైనారపు శేషు, మామిళ్ల శ్రీను, మామిళర రాములు, మానికల పెంటయ్య, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి సాయం

లింగపాలెం: ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై కోలుకున్న శింగగూడెం గ్రామానికి చెందిన తిరుమలశెట్టి రాకేష్‌కు బియ్యం, డ్రై ఫ్రూట్స్ ను శుక్రవారం లిడ్ క్యాప్ మాజీ డైరెక్టర్ సొంగా సందీప్ అందించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కొప్పుల వెంకటేశ్వర్లు, సేవా రాజేష్, ముళ్లపూడి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని వెలికితీసే సైన్స్‌ఫెయిర్



సైన్స్‌ఫేర్‌లో ప్రాజెక్టులు వివరిస్తున్న విద్యార్థులు

బుట్టాయగూడెం: మండలంలోని ఇప్పలపాడు సమీపంలో ఉన్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో శుక్రవారం సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు రూపొందించిన విజ్ఞాన శాస్త్రం, సాంకేతికత, ఇంజినీరింగ్, గణితం, తదితర 43 ప్రాజెక్టులను ప్రదర్శించారు. వీటిలో అత్యధికంగా వాటర్ రీసైక్లింగ్ ప్లాంట్ స్టాల్, ప్రోపబిలిటీ, ఇంటర్మీడియట్ మ్యాథ్స్, బాడీపార్ట్ వర్కింగ్, వాటర్ పొల్యూషన్ కాకుండా ఉండేందుకు ఏర్పాటు చేసిన ప్రాజెక్టులు ఆకర్షించాయి. ఏకలవ్య ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ మిశ్రా, అధ్యాపకులు ఎంవీ రమణ, హరిప్రసాద్, హరికృష్ణ, శివకుమార్, భాగ్య, సాగరిక, గౌరవ్, దీపక్ వర్మ, చక్రధర్, కౌర్నియా, స్కూల్ కమిటీ ప్రతినిధులు రవ్వా నాగు, కుంజా చిన్నరాములు, కణితి దుర్గారావు, విద్యారోహిణి ప్రిన్సిపాల్ కొండేపాటి రామకృష్ణ, బీజేపీ గిరిజన మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు వంకా కాంచనమాల తదితరులు పాల్గొన్నారు.

స్వాములకు భిక్ష



భిక్ష స్వీకరిస్తున్న మాలాధారణ స్వాములు

జంగారెడ్డిగూడెం: గురవాయిగూడెంలోని శ్రీహరి హరసత అయ్యప్ప స్వామి దేవస్థానంలో 16వ రోజు భిక్ష కార్యక్రమాన్ని దాతలు నిమ్మలగూడెం వాస్తవ్యులు కడియం రామకుమార్ స్వామి శిష్య బృందం నిర్వహించారు. ఆలయ ట్రస్ట్ ప్రెసిడెంట్ చిన్ని వాసు స్వామి, కోశాధికారి కూన పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో దుర్గంధం

జంగారెడ్డిగూడెం: స్థానిక ఏరియా ఆసుపత్రిలో పారిశుద్ధ్యం లోపించింది. ఎక్కడ చూసినా చెత్తా చెదారం దర్శనమిస్తోంది. ముఖ్యంగా వార్డుల్లో మెడికల్ వేస్ట్ ఎక్కడపడితే అక్కడ పారవేయడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఈ అపరిశుభ్ర వాతావరణం కారణంగా రోగులు, ఇన్‌పేషంట్లు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. నాలుగు నెలల బకాయి వేతనాలు విడుదల చేయాలని, సమస్యలు పరిష్కరించాలని పారిశుద్ధ్య కార్మికులు ఐదు రోజులుగా విధులు బహిష్కరించి ధర్నా చేస్తున్న విషయం విదితమే. పాలకులు స్పందించి సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రజలు, సిబ్బంది, రోగులు కోరుతున్నారు.









ఏరియా ఆసుపత్రిలో అపరిశుభ్ర వాతవరణ పరిస్థితులు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పోలవరం డివిజన్
90102 23729
70754 60815
Office mail : tpgadvt@gmail.com